


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 19 డిసెంబర్ 2025 3 పేజీలు

### చెత్త సేకరణ ప్రక్రియను

# పకడ్బందీగా పర్యవేక్షించాలి

## - రోడ్లపై చెత్త పారవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - డంపింగ్ యార్డు సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త పారవేయకుండా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ సమీపంలో, గాయత్రీనగర్ లో ప్రధాన కూడళ్ళ వద్ద రోడ్ల పక్కన చెత్త పారవేయకుండా చేపట్టిన చర్యలను పరిశీలించి అధికారులకు (మిగతా 2లో)



### సజావుగా ముగిసిన

# పంచాయతీ ఎన్నికలు

## - ఎన్నికల పరిశీలకునికి సన్మానించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించబడిన సాధారణ పరిశీలకులు సత్య నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ముగి శాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం తన ఛాంబర్‌లో సాధారణ పరిశీలకులను శాలువాతో సన్మా నించి జ్ఞాపికను అందజేశారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం సమన్వ యంతో పని చేయడం వల్ల ఎన్నికలు పారద ర్శకంగా, సజావుగా జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బందిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు విక్టర్, మధుమోహన్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ తదితరులు పాల్గొన్నారు.



### ఈ నెల 21న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు

# సద్వినియోగపరచుకోవాలి

## - రాజీ మార్గమే - రాజ మార్గం..

## - నిజామాబాద్ పోలీస్ కమిషనర్..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపర చుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తేది:21-12-2025 నాడు నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు మెగా లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొంద వచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవ చ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# అందరి సహకారంతో ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అందరి సహకారంతో జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాలో మూడు విడ తలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు సాఫీగా ముగిసిన నేప ధ్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను, ఇతర నోడల్ అధికారులను జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో కృషి చేసిన ఫలితంగా ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకోగలిగామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ ఇదే తరహాలో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఏసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన

# ప్రభుత్వ సలహాదారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ని గురువారం రోజున ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి ముఖ్యపాత్ర పోషించిన షబ్బీర్ అలీని ఆమే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.



# చెత్త సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచనలు చేశారు. ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాలలోనే చెత్తను వేయాలని, రోడ్లపై చెత్త పారవేస్తే జరిమానాలు విధించబడతాయనే విషయాన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లు, మైకుల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలలో అవగాహన పెంపొందించాలని అన్నారు. పారిశుధ్య సమస్య నెలకొనకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించేలా చూడాలన్నారు. మురుగు కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ, ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అవకాశం ఉన్న చోట జె.సి.బీ యంత్రాల ద్వారా మురుగు కాలువలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ స్థలాలను శుభ్రం చేయించి, పచ్చదనాన్ని పెంపొందించేలా విరివిగా మొక్కలు నాటించి వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. వ్యర్థాలను శుద్ధి చేస్తూ కంపోస్ట్ తయారీ కోసం ప్రతిపాదించిన మరో రెండు వేస్టేజ్ ప్రాసెస్సింగ్ యంత్రాలను సత్వరమే తెప్పించుకుని శుద్ధి ప్రక్రియ ప్రారంభం అయ్యేలా చూడాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఇంచార్జీ ఎం.హెచ్.ఓ సాజిద్ తదితరులు ఉన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ ఫోరం అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో మన కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ ఫోరం లో గుండె, శ్వాస కోశ, జనరల్ మెడిసిన్, ఎముకల పటిష్టత వైద్య నిపుణుల చే సుమారు 150 మంది సీనియర్ సిటిజన్స్ మరి వారి కుటుంబసభ్యులను పరీక్ష చేసి ,మందులు రాసిచ్చారు . టూ, డీకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా సీనియర్ సిటిజన్స్అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించగా, ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, ఉపాధ్యక్షులు డాక్టర్ పివి నరసింహం, సిహెచ్ సత్యనారాయణ , కోశాధికారి జైహింద్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఆంధ్ర బ్యాంక్ విశ్వనాథం, ఎం మోహన్ రెడ్డి, రామ్ కిషన్, పురుషోత్తం ,రాజేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు సహకరించి ,వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో ప్రముఖ యశోద వైద్య నిపుణులు సీనియర్ కార్డియాలజిస్ట్, డాక్టర్ ఆదిల్ అలీ పల్మనాలజిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ వారి సిబ్బంది తోపాటు సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలను వదిలిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద చెరువులో గురువారం గ్రామ సర్పంచ్ తైసిన్ షరీఫ్ చెప పిల్లలను వదిలారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్టు చేప పిల్ల పంపిణీలో భాగంగా చెరువులో 42,500 చేప పిల్లలను వదలడం జరిగిందని వారు తెలిపారు. వీరితోపాటు గ్రామ గంగపుత్రులు, గ్రామస్తులు ఉన్నారు.

## చేప పిల్లలను పంపిణీ చేసిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన చేప పిల్లలను గురువారం లింగంపేట్ ఎంపీడీవో నరేష్ మత్స్యకారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మత్స్య సంఘం జిల్లా డైరెక్టర్ బేస్త సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసమే ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను అందజేస్తుందని అన్నారు.ఇట్టి అవకాశాన్ని మత్స్య సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకొని చేప పిల్లలని పెంచి ఆర్థికంగా బలపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు,మత్స్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్కు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన భూపల్లి ప్రభాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా, నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ బిజెపి నాయకులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి విషయాన్ని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి శాస్త్ర చికిత్సల నిమిత్తం 5 లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కును గ్రామ బిజెపి పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ మేరకు గురువారం ఎల్ వో సి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బిజెపి నాయకులు పైడి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపత్కాలంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చల నడుకుడ సర్పంచ్ ను అభినందించిన కోటపాటి

**సూర్య వేల్పూర్**



ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఈరోజు పచ్చల నడుకుడ గ్రామాన్ని సందర్శించి నిన్నటి రోజున నూతన సర్పంచిగా ఎన్నుకోబడిన కొల్లే నరయ్య ను అభినందించి శాలువాతో సత్కరించారు. కొల్లే నర్సయ్య గతంలో సర్పంచ్ గా ఎన్నుకోబడినప్పటికీ గత 10 సంవత్సరాలుగా ఇజ్రాయిల్ లో ఉపాధి కోసం వెళ్లి తన కుటుంబాన్ని ఆర్థికంగా స్థిరపరిచి గ్రామస్తుల కోరిక మేరకు ఎన్నికలకు కేవలం రెండు రోజుల ముందు ఇండియాకు వచ్చి మంచి మెజారిటీతో గెలవడం గొప్ప విషయం గా కోటపాటి అభిప్రాయపడ్డారు. ఇజ్రాయిల్ దేశంలో నెలకు 3, 4 లక్షల సంపాదన ఒదులుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పనతో రావడం ఎన్నికలలో పోటీ చేసి స్వతంత్ర అభివృద్ధి గా ప్రజల మన్నన పొందడం జరిగింది. నర్సయ్య నాయకత్వం లో పచ్చల నడుకుడ గ్రామం రాజకీయానికి అతీతంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం తెలిపారు కోటపాటితో పాటు ఎన్నారై లు నరేష్ వర్మ, ధీ కొండ శ్రీనివాస్( ఇజ్రాయిల్) . ప్రశాంత్ గౌడ్ లు పాల్గొన్నారు .

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలని, దివ్యాంగుల సంక్షేమ ట్రస్ట్ చైర్మన్ చింతల పోషవ్వ చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల కోసం భవిత కేంద్రాలలో వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల నాయకుడు బాల్ రెడ్డి, సభ్యులు నాగరాజు, నవీన్, రాజమౌళి, రాజ గౌడ్, సెంటర్ ఇన్చార్జి శర్మానీ రాజేశం పీజియో థెరపీ యాక్టివిటీస్లు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలు చెల్లించాలని వైద్యురాలికి వినతి

**సూర్య- బిక్కనూర్**



కుష్టు రోగ నిర్ధారణ సర్వేకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని, డిమాండ్ చేస్తూ గురువారం బిక్కనూర్ మండల వైద్యురాలు అమితకు ఆశా కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. గత మూడు సంవత్సరాలుగా కుష్టు వ్యాధి నిర్ధారణ చేపట్టిన ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని, పాత బకాయిలు చెల్లించకుండా, మరోసారి కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే చేపట్టాలని వైద్యాధికారులు ఆదేశించడంతో ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు వ్యాధి నిర్ధారణ సర్వే చేపట్టమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు పద్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.50 వేల విరాళం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి యూకే (కామారెడ్డి) వాస్తవ్యులైన బొందుగులపాటి లక్ష్మీ నరసింహారావు–ఇందిరా దంపతులు, వారి కుమారులు సూర్య, ఆర్యలు రూ.50,000/- విరాళంగా అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని ఆలయ ఈవోకు అందించారు. ఆలయ అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి స్వామివారి ఆశీర్వచనం అందజేశారు.

## మానవ హక్కుల పరిరక్షణ, ప్రోత్సాహం

**సూర్య రెంజల్**



మానవ హక్కులపై అవగాహన పెంచడానికి మరియు పరిరక్షణ ప్రోత్సాహాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా చైర్మన్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలో జాతీయ మానవ హక్కుల మండల కమిటీ చైర్మన్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కళ్యాపూర్, రెంజల్, వీరన్న గుట్ట, తాడిబిలోలి గ్రామాలలో జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ప్రజల సమస్యలను పరిశీలించి, అధికారులకు నివేదికను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం మరియు బాధితులకు పరిహారం లేదా మధ్యంతర ఉపశమనం సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు.రాజ్యాంగం, చట్టాలలో ఉన్న రక్షణల అమలును సమీక్షించి, మెరుగుదలలు ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. అనంతరం రేషన్ డీలర్ షాపులను, ఆరోగ్య ఉప కేంద్రాన్ని, అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ నవీన్, మండల కమిటీ సభ్యులు రమేష్, నాగోజీ, గంగారాజు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం

**- మండల అధ్యక్షుడు భీంరావ్**

**సూర్య,లింగంపేట్**

తెలంగాణాలో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం కాయమని లింగంపేట్ తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు భీంరావ్ జోష్యం చెప్పారు.అయన గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో రెండొవ విడుత పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో మూడవ వార్డు మెంబర్ గా గెలిచిన బందారు హేమలత వెంకటరెడ్డిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భీమ్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో మరోసారి పూర్వ వైభవం రానుందని చెప్పడానికి గ్రామస్థాయిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడమే సూచిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్ శర్మ,ఐలాపూర్ కృష్ణ,పోల్కంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచి యూరియా బుకింగ్

### - ఫోన్ యాప్ నమోదు ప్రక్రియపై

### - క్లస్టర్ పరిధిలోనీ రైతులకు అవగాహన కల్పిస్తున్న - ఏఈఓ ముఖీధ్



**సూర్య ఎల్లారెడ్డి**

రైతులు ఇక దిగాలి చెందాల్సిన అవసరం లేదని ఫోన్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుంటే ఇంటి వద్దకి వస్తుందని ఎల్లారెడ్డి మండలంలోనీ శివాపూర్, భిక్కనూర్, వెంకటాపూర్ (అగ్రహారం) రావుజి తాండ రైతులకు గురువారం ఏఈఓ ముఖిద్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఇకనుంచి యూరియాను ఫోన్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోని యూరియాను తెచ్చుకోవచ్చని ఆయన తెలిపారు మొబైల్ నెంబర్ తో ఒటిపి ద్వారా లాగిన్ అయ్యే అవకాశం. ఉంటుందని లాగిన్ అవ్వగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని బస్తాల యూరియా అందుబాటులో ఉందో కనిపిస్తుందనీ. లాగిన్ అయిన రైతులు తమ జిల్లాను ఎంపిక చేయగానే ఆ జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులు కనిపిస్తాయి.- తరువాత సీజన్, పాస్ బుక్ నెంబర్, ఎన్ని ఎకరాలలో పంట వేస్తున్నారో, ఏఏ పంటను వేస్తున్నారో నమోదు చేయాలి. సాగు చేసే ఎకరాలను బట్టి అవసరమయ్యే యూరియా బ్యాగులు యాప్ లో కనిపిస్తాయి. అయితే వారు సాగు చేసే విస్తీర్ణాన్ని బట్టి వారికి అవసరమయ్యే యూరియా బస్తాలను 15 రోజుల వ్యవధితో 1 నుండి 4 దశలలో అందచేసేలా వివరాలు కనిపిస్తాయి అని అన్నారు. పాస్ బుక్ లు లేని రైతులు వారి పట్టా పాస్ బుక్ దగ్గర ఆధార్ సెలెక్ట్ చేసుకొని, ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, ఒటిపి కన్ఫర్మేషన్ తరువాత వారు వివరాలను నింపాలి.- కౌలు రైతులు కూడా పేరు, తండ్రిపేరు, ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, ఒటిపి కన్ఫర్మేషన్ తరువాత భూ యజమాని పట్టా పాస్ బుక్ నెంబర్ ఎంటర్ చేస్తే, యజమాని మొబైల్ నెంబర్ తో ఒటిపి వ్యాలిడేషన్ తరువాత కౌలు రైతులు కూడా తమ వివరాలు ఎంటర్ చేసేలా ఈ యాప్ లో అవకాశం కల్పించారు.- ఇక, డీలర్లు తమ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయి, రోజువారిగా వారికి వచ్చిన స్టాక్, అమ్మకం వివరాలను నింపాల్సి ఉంటుందనీ సూచించారు.యూరియా బుక్ చేసిన అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి వస్తుందని, ఆ బుకింగ్ ఐడి ఆధారంగా రైతు ఎంపిక చేసిన డీలర్ వద్ద నుంచి యూరియాను కొనుగోలు చేయవచ్చన్నారు. సంబంధిత డీలర్, రైతు లేదా అతని ప్రతినిధి వద్ద ఉన్న బుకింగ్ ఐడి, బుక్ చేసిన పరిమాణాన్ని ధృవీకరించిన తరువాతే యూరియాను విక్రయిస్తారని పేర్కొన్నారు. బుకింగ్ సమయంలో రైతు కేవలం పంట పేరు, సాగు విస్తీర్ణం నమోదు చేస్తే సరిపోతుందని దీంతో నమోదు చేసిన వివరాల ఆధారంగా, వ్యవస్థ స్వతంత్రంగా రైతుకు అవసరమయిన మొత్తం యూరియా పరిమాణాన్ని, ఏ ఏ వ్యవధుల్లో బుక్ చేసుకోవచ్చో లెక్కిస్తుందన్నారు. రైతుల సౌకర్యార్థం, ఏవైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కూడా అందుబాటులో ఉంటుందని వివరించారు. యాప్ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు యూరియా పక్కదారి పట్టకుండా, పంట పండించే రైతులకు మాత్రమే యూరియా అందించాలనే లక్ష్యంతో ఈ యాప్ ని రైతుల ముందుకు ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆయన అన్నారు ఆయన వెంట ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.



## ఎల్ ఐ సీ ఉద్యోగుల నిరసన.

**- భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడుల పై తీవ్ర వ్యతిరేకత.**

**సూర్య కామారెడ్డి టౌన్**

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) పరిమితిని 100 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అఖిల భారత జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఏ ఐ ఐ ఈ ఏ సభ్యులు మరియు క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నేడు కామారెడ్డి శాఖ ఎల్ ఐ సీ కార్యాలయంలో భోజన విరామ సమయ మునందు ICEU బీమా రంగ ఉద్యోగుల సంఘం, కామారెడ్డి తరఫున వారు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వ నిర్ణయం వల్ల కలిగే ముప్పులను నేతలు వివరించారు.

**- ప్రధానాంశాలు:**

విఫలమైన ఎఫ్‌డీఐ నమూనా: 2000 సంవత్సరంలో బీమా వ్యాప్తి 3% ఉండగా, ఎఫ్‌డీఐని విడతలవారీగా 74%కి పెంచినా ప్రస్తుతం అది 3.5% వద్దే ఉంది. పెట్టుబడులు పెరిగితే బీమా వ్యాప్తి పెరుగుతుందనే వాదన అబద్ధమని తేలిపోయింది.

**- ప్రజల పొదుపుపై విదేశీ పెత్తనం:**

100% ఎఫ్‌డీఐ వల్ల భారతీయులు కష్టపడి దాచుకున్న సేవింగ్స్‌పై విదేశీ కంపెనీలకు పూర్తి నియంత్రణ లభిస్తుంది. ఇది దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి ప్రమాదకరం.

**- లాభమే పరమావధి:**

విదేశీ సంస్థలు కేవలం కార్పొరేట్ లాభాల కోసమే పనిచేస్తాయి తప్ప, పేద మరియు మధ్యతరగతి ప్రజల భద్రతను పట్టించుకోవు.

**- డిమాండ్:**

బీమా రంగం ప్రజల కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది కానీ విదేశీ నిధులతో కాదు. ఈ దేశ వ్యతిరేక విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని సంఘం అధ్యక్షులు కా. ఎన్.రమేష్ డిమాండ్ చేసారు.ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా కామారెడ్డి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి కా. నాగేశ్వరరావు గారు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో కామారెడ్డి శాఖకు చెందిన కా. నర్సింలు, కా. భరత్, కా. దామోదర్, కా. రాములు, కా. నవితేజ, కా. విజయ్ కుమార్, కా. ఆశిష్ కుమార్, కా. నయీముద్దీన్, మరియు క్లాస్ వన్ ఆఫీసర్స్ డి. శ్రీనివాసరావు, బి.అనర్ధన్, వి.విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు భారీ రుణాలు అందుబాటులోకి

### - పిడి శ్రీధర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో నిర్వహించిన డ్వాక్రా ( డి డబ్ల్యు సి ఆర్ ఏ) గ్రూపుల మహిళా సంఘాల సమావేశంలో పిడి శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. 30 న ఈ సంవత్సరం సమాఖ్య మహాజన సభ నిర్వహించడం జరిగింది. లో మెప్మా పి.డి. శ్రీభర్ రెడ్డి, సిఓ అనసుయ ఆర్ పి అర్చన, అభ్యక్షులు, డ్వాక్రా మహిళలు వెల్లూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పి.డి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ., మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, అర్థికంగా స్వామలంబన సాధించేందుకు పృభుత్వం పెద్ద మొత్తంలో రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. తీసుకున్న రుణాలు వాయిదా ప్రకారం 100 శాతం చెల్లించాలి. మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకాని మరింత ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపులి చ్చారు. మహిళలు చిన్న చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకొని తమ సంఘాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కాకుండా శ్రీనిధి పథకం కింద వ్యక్తిగతంగా కూడా ఐదు లక్షల రూపాయల వరకు రుణాలు పొందే సదుపాయం ఉందని పిడి శ్రీధర్ వివరించారు. ఈ రుణాలను ఉత్పాదక కార్యక్రమాలకు వినియోగించుకుంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మెప్మా (మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన సంస్థ) ప్రతినిధులు, వార్డు స్థాయి నిర్వాహకులు పాల్గొనగా, వివిధ మహిళా సంఘాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం

### - మండల అధ్యక్షుడు భీంరావ్

**సూర్య,లింగంపేట్**

తెలంగాణాలో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం కాయమని లింగంపేట్ తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు భీంరావ్ జోష్యం చెప్పారు.అయన గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో రెండొవ విడుత పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో మూడవ వార్డు మెంబర్ గా గెలిచిన బండారు హేమలత వెంకటరెడ్డిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.



## అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ కోసం బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 1వ వార్డు వడ్లూరు గ్రామానికి చెందిన షేక్,వన్నూర్ కుటుంబానికి 2,50,000 LOC అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. మున్సిపల్ పరిధిలో 1వ వార్డు అడ్లూరు గ్రామానికి చెందిన షేక్,వన్నూర్ గత మూడు నెలలుగా గుండె నొప్పితో బాధపడుతున్నాడు ఆ విషయం మాజీ కౌన్సిలర్ మహేష్ టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి, ఆపరేషన్ నిమిత్తం కోసం ప్రభుత్వం నుండి 2,50,000 చెక్ LOC అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 1వ వార్డ్ మాజీ తాజా కౌన్సిలర్ గడ్డ మీది మహేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్,పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, పండు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన సమావేశం.

**సూర్య , నాగిరెడ్డిపేట్**



రైతులకు విక్రయిస్తున్న యూరియా వివరాలను ఫర్టిలైజర్ దుకాణ యజమానులు, సొసైటీ సీఈఓ లు మొబైల్ యాప్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డాక్టర్ గోపి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గోపాలపేట్ రైతువేదికలో మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానం పై ఫర్టిలైజర్ డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డాక్టర్ గోపి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ..ఫర్టిలైజర్ డీలర్లకు, సొసైటీ సీఈఓ లకు పలు సూచనలు చేశారు. ఫర్టిలైజర్ దుకాణానికి ఎన్ని టన్నుల యూరియా వచ్చిందో మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. వచ్చిన స్టాక్ ను బట్టి రైతులు తమకు అవసరమైన యూరియాను బుక్ చేసుకుంటారని తెలిపారు. డీలర్లకు, పీఏసిసిఎస్ సెక్రటరీలకు సిబ్బందికి నూతనంగా అమలు చేయబోతున్న మొబైల్ ఫర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీలర్లకు వచ్చే యూరియా నిలువను యాప్ లో ఆప్ లోడ్ చేయాలని కోరారు. ఎరువులు అవసరం ఉన్న రైతులు మొబైల్ లో ప్లే స్టోర్ లోకి వెళ్లి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకొని యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈఓ దివ్య, బిటిఎం శరీఖ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దినేష్ కులాచారి చిన్న నాన్న అదేవిదంగా నడిపల్లి గ్రామ సర్పంచ్ సతీష్ కులాచారి తండ్రి నిన్న మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటనను తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వారి నివాసానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే , దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో పార్టీ తరఫున పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్లా. లక్ష్మి నారాయణ, మఠం. పవన్ , ముండాడ. పవన్, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, స్థానిక పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

